# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


**పంచాంగం - 12 డిసెంబర్ 2025 - శుక్రవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
మార్గశిర మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:39
సూర్యాస్తమయం - సా. 5:38
తిథి - సప్తమి మ. 2:02 వరకు
తరువాత అష్టమి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - పూర్వ ఫల్గుని(పుబ్బ) తె. 3:52ం వరకు
తరువాత ఉత్తర ఫల్గుని(ఉత్తర)
యోగం - విష్కంభ ఉ. 11:42 వరకు
కరణం - బవ మ. 2:02 వరకు, బవ మ. 2:02 వరకు
వర్జ్యం - ఉ. 11:08 నుండి మ. 12:49 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:19 నుండి ఉ. 11:03 వరకు, మ. 2:42 నుండి మ. 3:26 వరకు
రాహుకాలం - మ. 1:31 నుండి మ. 2:54 వరకు
యమగండం - ఉ. 6:39 నుండి ఉ. 8:02 వరకు
గుళికాకాలం - ఉ. 9:24 నుండి ఉ. 10:46 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:03 నుండి తె. 5:51 వరకు
అమృత ఘడియలు - రా. 9:12 నుండి రా. 10:53 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:47 నుండి మ. 12:31 వరకు


సంపుటి: 3 సంచిక: 78 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, డిసెంబర్ 12 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

వాణిజ్య సంబంధాలపై చర్చించినట్లు సమాచారం



2లో

## నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

- కొన్ని రాష్ట్రాల్లో పొడిగించిన ఎన్నికల సంఘం




2లో

# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

- ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ
- మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం





**న్యూఢిల్లీ,డిసెంబర్11:** 'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలు దేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

**శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు**

**అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**



**హైదరాబాద్,డిసెంబర్11 :** శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరా బాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్. మిగతా2లో...

## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

ఆయన భాష కూడా సరిగా లేదు: విపక్ష నేత రాహుల్ విమర్శలు



2లో

# గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- కెనడియన్ పెట్టుబడులపై చర్చ



**అమరావతి,డిసెంబర్11:** కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తొందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాల మైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ మిగతా2లో...





# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

- సిట్ ఎదుట లొంగిపోవాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వెంటనే సిట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ బీవీ నాగరత్న, మిగతా2లో...

# ఇండిగో బంపర్ ఆఫర్

ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్




**న్యూఢిల్లీ,డిసెంబర్11 :** కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు మిగతా2లో...

## అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



2లో




# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి

**బెంగుళూరు,డిసెంబర్11 :** భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మిగతా2లో...

# తొలి విడతలో 90 శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది

కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం

**హైదరాబాద్,డిసెంబర్11:** రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మ కాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను మిగతా2లో...



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# కాంగ్రెస్ అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# ట్రంప్‌కు ప్రధాని మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,డిసెంబర్11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ఇరువురు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన తర్వాత.. ట్రంప్‌నకు మోదీ ఫోన్ చేయడంపై సర్వత్రా ఆసక్తి రేపుతోంది. భారత్‌-అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రపంచ పరిణామాలపై ట్రంప్‌తో మోదీ మాట్లాడినట్టు సమాచారం. అలాగే ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యంపై కూడా ఇరు నేతలూ చర్చించినట్టు తెలుస్తోంది. వ్యాపారం, సాంకేతికత, రక్షణ, భద్రత రంగాల్లో సహకారంపై సంభాషణ జరిగినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయితే.. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత పర్యటన ముగిసిన రోజుల వ్యవధిలోనే మోదీ ట్రంప్‌తో ఫోన్ చేసి మాట్లాడటంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించా రు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమి ంచాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అ౮. ప్రియాంక,ప్రొటోకాల్‌డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితమైన నేత ప్రణబ్ ముఖర్జీ

- జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి



**న్యూఢిల్లీ,డిసెంబర్11(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. దశాబ్దాల పాటు ప్రజాసేవకు అంకితమైన గొప్ప నాయకుడు ప్రణబ్ ముఖర్జీ.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా.. ఢిల్లీలోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి.. ప్రణబ్ ముఖర్జీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ప్రణబ్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, నాయకులు రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రాష్ట్రాల్లో ముగిసిన సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,డిసెంబర్11:**తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా అప్‌డేట్ ఇచ్చింది. వీటిలో తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్ సహా అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ గడువును పొడిగించింది. పశ్చిమబెంగాల్, రాజస్థాన్, లక్షద్వీప్, గోవాల్లో మాత్రం ఈ గడువు గురువారంతో ముగిసింది. తమిళనాడు, గుజరాత్‌లలో డిసెంబర్ 14వరకు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ నికోబార్ దీవులకు డిసెంబర్ 18వరకు, ఉత్తర్ ప్రదేశ్‌లో డిసెంబర్ 26 వరకు గడువు పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. వీటికి అనుగుణంగా సవరణ జాబితా ప్రచురణ తేదీలు కూడా మార్చినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ సర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో 'సర్' గడువును పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. రెండో దశ కింద మొత్తం 12 రాష్ట్రాల్లో, యూటీల్లో 'సర్' పక్రియ చేపట్టింది ఈసీ. అందులో భాగంగా డిసెంబర్ 11లోగా పూర్తి చేయాలని నిర్ణయించింది. గోవా, లక్షద్వీప్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్‌లలో ఈ గడువు ముగిసింది. ఈ నాలుగు రాష్ట్రాల ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16 ప్రచురించనున్నట్టు ఈసీ తెలిపింది. 2026లో పశ్చిమ్ బెంగాల్‌లో ఎన్నికల నేపథ్యంలో.. 'సర్' గడువు పొడిగిస్తారని అంతా భావించారు. కానీ, ఈసీ ఆ అవకాశం లేకుండా చేసింది. తాజా పొడిగింపునకు ముందు ఈసీ కేరళ షెడ్యూల్‌ను సవరించింది. డిసెంబర్ 18 వరకూ గడువు నిర్దేశిరచింది. ఈనెల 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని పేర్కొంది.

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

**న్యూఢిల్లీ,డిసెంబర్11:** ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేథస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డీ హైదర్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు షాక్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పీఎస్‌లో సిట్ అధికారి ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కస్టోడియల్ దర్యాప్తునకు సిట్‌కు అనుమతిచ్చిన ధర్మాసనం.. ప్రభాకర్‌రావుకు భౌతికంగా ఎలాంటి హాని లేకుండా చూడాలని స్పష్టం చేసింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ విచారణకు సహకరించాలని కోర్టు చెప్పినా.. ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఐక్లౌడ్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు చూపించాలని కోర్టు ఆయనకు చెప్పినప్పటికీ కేవలం రెండు పాస్‌వర్డ్‌లను మాత్రమే రీసెట్ చేశారని.. రీసెట్ చేసిన రెండు అకౌంట్లలోని సమాచారాన్ని ముందే డిలీట్ చేశారని చెప్పారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. 'కోర్టు పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించడం వల్ల దర్యాప్తునకు సహకరించట్లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. దీనిపై మీరేమంటారు' అని ప్రభా కర్‌రావు తరఫున న్యాయవాది రంజిత్‌కుమార్‌ను ప్రశ్నించారు. పిటిషనర్ దర్యాప్తునకు సహకరిస్తున్న విషయాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసినట్లు ఆయన చెప్పారు. ఆ అఫిడవిట్‌ను మంగళవారం సాయంత్రం 4 గంటలకు దాఖలు చేయడంతో పరిశీలించలేదని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా బుధవారం జరిగిన విచారణ సందర్భంగా చెప్పారు. ఇరువైపులా వాదనల అనంతరం సిట్ అధికారి ఎదుట ప్రభాకర్‌రావు లొంగిపోవాలని ధర్మాసనం గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఇండిగో బంపర్ ఆఫర్

(మొదటి పేజీ తరువాయి)

సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్( మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అంది స్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌ కర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థి తులు పునరావృతం కాకుండా చూసుకుం టామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉం దనుంది. రానున్న 12 నెలల్లో తమ సం స్థకు చెందిన ప్రయాణిం చేందుకు వీటిని ఉపయోగించుకోవచ్చని తెలిపింది ఇండిగో.

# అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

**న్యూఢిల్లీ,డిసెంబర్11 :**తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఐఆ౦ఓ౦ఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.సామాన్యులకు సాధారణ, తత్కాల్ టికెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థ తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చేందుకు ఆధార్ బేస్డ్ ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం 322 రైళ్లకు దీన్ని వర్తింపజేశామన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టికెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని చెప్పారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ ట్రైన్ల టికెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# తొలి విడతలో 90 శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం- అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజాపాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు.

# కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ప్రభాకర్ రావుకు షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. శుక్రవారం పోలీసుల ముందు సరండర్ కావాలని ప్రభాకర్ రావును జస్టిస్ బి.వి. నాగరత్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ (సిట్) ముందు హాజరు కావాలని ఆయనకు స్పష్టం చేసింది. ఏసీపీ వెంకటగిరి ముందు హాజరుకావాలని ప్రభాకర్ రావుకు సూచించింది. విచారణ సమయంలో ఆయనను ఎటువంటి టార్చర్ చేయవద్దంటూ సిట్ అధికారులకు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ కేసు విచారణను వచ్చే శుక్రవారం పర్యవేక్షించనున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది. కస్టడీ సమయంలో ప్రభాకర్ రావుకు ఇంటి నుంచి భోజనాన్ని తీసుకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతించింది. మరో వైపు ఈ కేసులో 14 రోజుల పాటు ప్రభాకర్ రావును విచారణకు అనుమతించాలని సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపి ంది. ఈ కేసును గురువారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై గతనెల.. నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది అందుబాటులో లేరు. దాంతో ఈ పిటిషన్‌పై



విచారణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. చివరగా ఈ రోజు.. అంటే గురువారం ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించ లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనల ద్వారా వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం విదితమే. ఇది జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు అగ్రనేతల నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కీలక నేతలు సైతం పలుమార్లు వివిధ వేదికల మీద ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని వారు ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు తనను అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# తెలంగాణలో మరో అగ్నిప్రమాదం



**హైదరాబాద్, డిసెంబరు11:** రహమత్‌నగర్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో (గురువారం) అగ్నిప్రమాదం జరిగింది. ఈ మంటల్లో మూడు కార్లు, ఒక ఆటో దగ్ధమయ్యాయి. వీటితో పాటు సమీపంలో పార్కింగ్ చేసిన వాహనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిప్రమాదం ధాటికి మంటలు ఎగసి పడుతున్నాయి. స్థానికులు ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. సమాచారం అందగానే సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చారు ఫైర్ సిబ్బంది. మరోవైపు పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికులను సంఘటనా స్థలం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గంజాయి మత్తులో ఓ వ్యక్తి చెత్తకు నిప్పు అంటించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇద్దరు ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 11:** సమాచార హక్కు చట్టం కింద అడిగిన వివరాలను అందించడంలో ఆలస్యం చేయడమే కాకుండా.. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేశారనే ఆరోపణలపై ఇద్దరు కీలక అధికారులకు న్యాయస్థానం సంచలన నోటీసులు జారీ చేసింది. వడ్డం శ్యామ్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి భీమపాక నగేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. పిటిషనర్ తాను అడిగిన ఆర్టీఐ సమాచారాన్ని అధికారులు ఇవ్వలేదని.. ఈ విషయమై హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చినా అవి అమలు కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఆర్టీఐ అప్పీలేట్ అధికారులుగా వ్యవహరించిన అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ కె. ఇలంబర్తి, ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ లకు కోర్టు నోటీసులు ఇచ్చింది. వీరు ఇద్దరూ ఐఏఎస్ (




అధికారులు కావడం గమనార్హం. కోర్టు ఆదేశించినప్పటికీ.. ఆర్టీఐ చట్టం కింద సమాచారం ఇవ్వడానికి ఎందుకు ఇబ్బంది ఏర్పడుతోందని న్యాయమూర్తి ప్రభుత్వం తరఫు లాయర్‌ను నిలదీశారు. అధికారుల ఈ తీరు పరిపాలనా నిర్లక్ష్యానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. సదరు ఐఏఎస్‌లపై కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదో జనవరి 26 లోపు వివరణ ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతే కాకుండా.. చేసిన తప్పుకు ఒక్కొక్కరిపై రూ. 10 వేల వరకు జరిమానా విధించాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. కేసు విచారణను జనవరి 26కు వాయిదా వేసిన ధర్మాసనం.. ఆ తేదీ లోపు తప్పనిసరిగా అధికారులు తమ కౌంటర్‌ను దాఖలు చేయాలని.. లేదంటే వారి అఫిడవిట్లను తామే స్వీకరిస్తామని ఆదేశించింది. సామాన్య ప్రజలు తమ హక్కుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పుడు.. అధికారులు కోర్టు ఆదేశాలను పాటించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలకు తావిస్తుంది. ఈ ఆదేశాలు అధికారులలో జవాబుదారీతనం, ఆర్టీఐ చట్టం అమలు పట్ల మరింత చిత్తశుద్ధిని పెంచుతాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయానికి వెయ్యి కోట్లు మంజూరు చేయాలి




**హనుమకొండ చౌరస్తా :** కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ. 1,000 కోట్లు మంజూరు చేయాలని ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ రెండో గేటు వద్ద గురువారం విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కేంద్రమైన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్లు మంజూరు చేసినట్లుగానే కాకతీయ విశ్వవిద్యాలయానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో కనీస వసతులు కూడా లేవని వివరించారు. ఇక్కడ చదివే విద్యార్థులు అందరూ కూడా గ్రామీణప్రాంత ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాల బిడ్డలని తెలిపారు. ఎన్నో ఆశలతో కేయూకు వస్తే కనీసం ఇక్కడ సదుపాయాలు కూడా అందుబాటులో లేవని వాపోయారు. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న మహిళా ఇంజనీరింగ్ కాలేజీకి కనీసం వసతిగృహం కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు. 470 రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకుండా, ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచడంతో విద్యార్థులందరూ ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి ఇక్కడ ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, ఉమేష్, మధు, రవితేజ, మల్లేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మహుతి చేసుకుంటా: ఎమ్మెల్యే

**హైదరాబాద్, డిసెంబర్ 11:** తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఏబీఎన్ మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండి పడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. సదరు భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలా సార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ



నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. రాష్ట్రవ్యాప్తంగా జనం బాట పేరుతో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ఆమె ప్రస్తావిస్తున్నారు. అలాగే తాజాగా కూకట్‌పల్లిలో ఆమె జనం బాట చేపట్టారు. ఈ సంద ర్భంగా స్థానిక సమస్యలను ఆమె ప్రస్తావించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై కవిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు. దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడ తానంటూ కవిత స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పై విధంగా స్పందించారు.

# పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి



**కాసిపేట :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ( మండలంలోని సోమగూడెం పంచాయతీలో సర్పంచ్, వార్డు ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన ( ) అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ ( పిలుపు నిచ్చారు. గురువారం బెల్లంపల్లి మండలం సోమగూడెం పంచాయతీలో బీఆర్ఎస్ మద్దతుదారురాలు కుక్క స్వరూప, వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరించి గెలిపించాలని కోరారు. తెలంగాణకు రక్ష బీఆర్ఎస్ పార్టీయేనని వెల్లడించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని దీమాను వ్యక్తం చేశారు. ఈ నాయకులు రాంచందర్, శ్రీరాముల శ్రీను, సిలివేరి సుమలత, ఎండీ సల్మా, రంగు రవి తేజ, కుక్క రాంచందర్, మద్దెల శ్యామల, శ్యామ్, చిప్పకుర్తి పోశమ్మ, మంచాల మానస, బైరగోని సిద్దయ్య, ఉస్కమల్ల వివేక్, ఆదర్ల మహేందర్ పాల్గొన్నారు.

# నాన్ బెయిలబుల్ వారెంట్‌పై కొండా సురేఖ రియాక్షన్

**హైదరాబాద్, డిసెంబర్ 11:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు తనపై జరుగుతున్న ప్రచారంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. కొన్ని పత్రికలు, ఛానళ్లు, వెబ్ సైట్లలో తనకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆమె గురువారం హదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ.. ఫిబ్రవరి 5వ తేదీన ఉందన్నారు. ఆ రోజు జరిగే విచారణకు హాజరుకావాలని కోర్టు తనకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడాకులపై ఆమె అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇవి తీవ్ర వివాదాస్పదమైనాయి. దీంతో నాంపల్లిలోని ప్రత్యేక కోర్టును మాజీ మంత్రి కేటీఆర్, హీరో నాగార్జున అక్కినేని వేర్వేరుగా పరువునష్టం దావా వేశారు. ఈ నేపథ్యంలో హీరో నాగార్జునకు మంత్రి కొండా సురేఖ ఇటీవల



క్షమాపణలు చెప్పారు. ఈ వ్యాఖ్యలు ఎటువంటి దురుద్దేశ్యంతో చేసినవి కావంటూ వివరణ ఇచ్చారు. దాంతో నాగార్జున.. నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో వారిద్దరి మధ్య ఉన్న వివాదం కాస్తా సమసిపోయింది. కానీ మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా మాత్రం విచారణ జరుగుతుంది. ఆ క్రమంలో గురు వారం సైతం నాంపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ విచారణకు మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఈ కేసును 2026, ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజు విచారణకు హాజరుకావాలంటూ సురేఖకు కోర్టు స్పష్టం చేశారు. అయితే మంత్రి కొండా సురేఖ కోర్టుకు గైర్హాజరు కావడంతో.. ఆమెపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిందంటూ మీడియా, సోషల్ మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. దీంతో మంత్రి కొండా సురేఖ ఈ కథనాలను ఖండించారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తదుపరి కేసు విచారణకు హాజరు కావాలని కోర్టు తనకు స్పష్టం చేసిదంటూ వివరణ ఇచ్చారు.

# నేటి సమాజంలో మహిళలను చూసే దృక్కోణం మారాలి

**హైదరాబాద్ :** సమాజంలో మహిళలను చూసే దృక్కోణం మారాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలకు తాామున్నామనే బలమైన విశ్వాసాన్ని కుటుంబం కల్పించాలని తెలిపారు. ఆ విశ్వాసమే తనను ఉన్నత స్థానాలకు చేర్చిందని అన్నారు. ఉమెన్ 5.0 పవర్, ప్రోగ్రెస్, పాసిబులిటీ పేరిట హైదరాబాద్ శంకర్‌పల్లిలో ఇక్ఫాయ్ క్యాంపస్‌లో నిర్వహించిన సదస్సులో శైలజా కిరణ్ పాల్గొని మాట్లాడారు.: ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌హెచ్‌ఈ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సునీతా రాణి, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ రాజలక్ష్మి సహా పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆధునిక సమాజంలో మహిళలకు ఉన్న అవకాశాలు, నాయకత్వం, సమానత్వం సహా పలు విభాగాల్లో వారి పాత్రపై చర్చించారు. నేటి మహిళలు పురుషులతో పోలిస్తే ఏ రంగంలోనూ తక్కువ కాదని శైలజా కిరణ్ అన్నారు. మహిళలు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా అడుగులు వేస్తున్నారని అభిప్రాయపడ్డారు.




# 2047 నాటికి అభివృద్ధి చెందిన సుస్థిర గణతంత్ర రాజ్య దిశగా భారత్

**హనుమకొండ చౌరస్తా :** భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన, సుస్థిర, సమానత్వ గణ తంత్రరాజ్యంగా ఎదగాల్సిన మార్గదర్శక దృష్టిపై దేశవ్యాప్తంగా చర్చలు జరగాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. హనుమకొండ సుబేదారిలోని పింగళి కాలేజీ రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా రాజ్యాంగ పరిరక్షణలో సుస్థిర విధానం ఇంకా పాతుకుపోలేదని పేర్కొన్నారు. 2047 నాటికి భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత పటిష్ట గణతంత్ర వ్యవస్థగా నిలవగల సామర్థ్యం ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యవ్యవస్థను బలపరచడానికి ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టడం అత్యవసరమని సూచించారు. ఓయూ రాజనీతిశాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్య




వ్యవస్థలు రెండు ధోరణుల్లో కనిపిస్తున్నాయని, నియంతృత్వ ప్రభావం ఉన్న రిపబ్లిక్ వ్యవస్థలు ప్రజాస్వామ్యాన్ని సవాల్ చేస్తున్నాయన్నారు. భారతదేశంలో కాలక్రమేణా రాజకీయ వ్యవస్థ కుల,మత రాజకీయాలతో కలుషి తం కావడంతో ఎన్నికల ప్రక్రియలో డబ్బు ప్రాధాన్యం పెరిగి ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందన్నారు. అభివృద్ధి పేరుతో పేదల భూము లను కోల్పోయే పరిస్థితులు కొనసాగుతుండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ పరిస్థితులు 2047 నాటికి మరింత తీవ్రమవ్వ కుండా ప్రజలే ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి , సెమినార్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, మల్లేశం, శ్రీనివాస్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అనంతపురంలో దారుణం విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం




**అనంతపురం, డిసెంబరు11:** అనంతపురం జిల్లాలోని కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్య యత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు.విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు వైద్యులు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# మంత్రులు ఇలా చేస్తే సహించేది లేదు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీ మంత్రి మండలి సమావేశం(గురువారం) జరగుతోంది. ఈరోజు ఉదయం 10:30కు కేబినెట్ భేటీ ఏపీ సచివాలయంలో ప్రారంభమైంది. మొత్తం 44 అంశాలపై మంత్రి మండలి సమావేశంలో ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు.అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం డిసిప్లిన్ ఉండాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.

# వైసీపీవి పిచ్చి ప్రేలాపనలు: ఎమ్మెల్యే యార్లగడ్డ



**అమరావతి, డిసెంబర్ 11:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత అమెరికా పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక్క రోజు మాత్రమే చేసి మిగతా రోజుల్లో పరిశ్రమల కోసమే కృషి చేశారని చెప్పుకొచ్చారు.లోకేష్ ఇటీవల మూడు రోజుల్లోనే గూగుల్, ఆడోబ్, ఇన్‌టెల్, ఓపెన్ ఏఐ సహా దాదాపు 18 ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలతో సమావేశమై పెట్టుబడుల కోసం రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. భారత జీడీపీ (4.19 ట్రిలియన్) కంటే ఎక్కువ మార్కెట్ క్యాప్ 4.6 ట్రిలియన్ ఉన్న కంపెనీతో కూడా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ కంపెనీల యజమానులతో లోకేష్ సమావేశం కావడం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కేవలం ఈర్ష్యతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు.

# టీటీడీ డైరీలు, క్యాలెండర్లకు భక్తుల నుంచి విశేష స్పందన



**తిరుమల :** టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు , డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తుల నుంచి విశేష స్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం 12 పేజీల క్యాలెండర్లు 13 లక్షలు ముద్రించగా, 6 పేజీల క్యాలెండర్లు 75 వేలు ముద్రించగా, పెద్ద డైరీలు 8.50 లక్షలు, చిన్నడైరీలు 3 లక్షలు ముద్రించామని ఆలయ అధికారులు వివరించారు.టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.50 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 2.50 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు ప్రింట్ చేయించామని వివరించారు. టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు 10 వేలు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచామన్నారు.చెన్నైలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలను విక్రయిస్తున్నామని తెలిపారు. ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తుల కోసం డైరీలు, క్యాలెండర్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు.

# పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన హోంమంత్రి వంగలపూడి అనిత



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కలిశారు. ఈ సందర్భంగా పలువురు మంత్రుల సమక్షంలో పవన్ కళ్యాణ్‌కు.. వంగలపూడి అని ధన్యవాదాలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి నిధులు విడుదల చేసినందుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.అయితే ఈ నిధుల్లో.. హోం మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం కూడా ఉండటంతో ఆమె.. స్వయంగా పవన్ కళ్యాణ్‌ను కలిసి థ్యాంక్స్ చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 13 గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రూ. 18.16 కోట్ల నిధులను విడుదల చేసినందుకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.ఇక ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఫేజ్%-%1 కింద రూ.2123 కోట్లను ఏపీ ప్రభుత్వం ఇటీవలె విడుదల చేసింది. ఇక ఈ నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 వేల కిలోమీటర్ల మేర.. 1,229 రోడ్లను మెరుగుపరచనున్నారు. తద్వారా వాహనదారులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాన్ని చంద్రబాబు ప్రభుత్వం కల్పించనుంది.మంత్రిగా నా తెలివితేటలేం వాడలేదు.. వాళ్లే అంతా చేశారు: పవన్ కళ్యాణ్ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం రూ.2,123 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ఇటీవలె చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 1,229 రోడ్లను బాగుపరచనుండగా.. అందులో 4 బ్రిడ్జిలు కూడా ఉన్నాయి. 484 మండలాల్లోని మొత్తం 4,007 కిలోమీటర్ల పొడవైన రోడ్లను ఈ మొదటి విడతలో భాగంగా అభివృద్ధి చేయనున్నారు.అయితే.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ కావడంతో.. తీవ్ర దుమారం రేపింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు.. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల కోసం తీవ్ర పోరాటం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు కూటమి నేతలు వెల్లడిస్తున్నారు.

# కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నిక



**కడప, డిసెంబరు11:** కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక (గురువారం) జరిగింది. ఈ ఎన్నికల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ఎన్నికయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో పాక సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైసీపీ కార్పొరేటర్లు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాక సురేశ్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.అయితే, వైసీపీ పాలక వర్గంలోనే మేయర్ పదవి కోసం ముగ్గురు కార్పొరేటర్లు పోటీపడ్డారు. పోటీలో ఉన్న ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేసేందుకు రంగంలోకి ఎంపీ అవినాశ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిలు దిగారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీలో ఉన్న 47వ డివిజన్ కార్పొరేటర్ పాక సురేశ్‌ను మేయర్‌గా ఎంపిక చేశారు.ఈ ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. స్థానిక ఎన్నికలు, మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబు అవినీతి, అక్రమాలు వాస్తవమని తేలడంతో మేయర్ పదవిని తొలగించిం ది కూటమి ప్రభుత్వం.కాగా, కడప నగరమేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైసీపీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరే టర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు. ముద్దనూరు ఎంపీపీగా వెన్నపూస పుష్పాలత ఎన్నిక.మరోవైపు... ముద్దనూరు ఎంపీపీ ఎన్నిక (గురువారం) జరిగింది. వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డితో కలసి ఎంపీడీఓ కార్యాల యానికి చేరుకు న్నారు వైసీపీ ఎంపీటీసీలు. ఎంపీపీ ఎన్నికకు కూటమి పార్టీలైన తెలుగుదేశం, బీజేపీ, జన సేన దూరంగా ఉన్న విషయం తెలిసిందే. వైసీపీకి చెందిన వెన్న పూస పుష్పాలతను ఎంపీపీగా జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ఎంపిక చేశారు. ముద్దనూరు ఎంపీపీ ఎన్నిక సందర్భంగా కడప జిల్లా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

# లోకేష్ యూఎస్ పర్యటన ఏపీలో వేల కోట్ల పెట్టుబడులకు పునాది: మోహన కృష్ణ



**అమెరికా, డిసెంబర్ 11:** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన ఏపీలో వేల కోట్ల పెట్టుబడులకు పునాది అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. లోకేష్ యూఎస్ పర్యటలో మోహన్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ అమెరికా పర్యటన, ఏపీలో పెట్టుబడుల కోసం ఆయన శ్రమిస్తున్న తీరును మన్నవ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి లోకేష్ అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. అమెరికాలో జెట్ లాగ్‌ను కూడా లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి దాకా దిగ్గజ కంపెనీల సీఈవోలతో బ్యాక్‌బ్యాక్ వరుస మీటింగ్‌లు జరిపి ఏపీకి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు లోకేష్ పడిన శ్రమ అభినందనీయమని కొనియాడారు.యూఎస్ పర్యటనలో భాగంగా గూగుల్ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్‌తో మంత్రి లోకేష్ సమావేశమై విశాఖపట్నంలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనుల ప్రారంభంపై చర్చించారని తెలిపారు. విశాఖలో 15బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. ఇంటెల్ సంస్థ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో లోకేష్ సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారన్నారు. అలాగే గేమింగ్, చిప్ డిజైనింగ్, జిపియు మ్యానుఫ్యాక్చరింగ్‌లో అంతర్జాతీయస్థాయి అగ్రగామి సంస్థ ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ ఎంటర్ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్పూరితో శాంటాక్లారాలో మంత్రి భేటీ అయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యి విశాఖపట్నంలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు మోహన కృష్ణ తెలిపారు.వీరితో పాటు జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో మంత్రి సమావేశమై అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ ఆర్ అండ్ డి/ ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్, విశాఖపట్నంలో ఒక జీసీసీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఆంధ్రప్రదేశ్‌లో యువతకి 20 లక్షల ఉద్యోగాలు అందించేలా లోకేష్ నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. లోకేష్ అమెరికా పర్యటనలో పాల్గొనటం, పర్యటన దిగ్విజయంగా జరగటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో అమరావతి బిల్లు ప్రవేశపెడతాం



**ఢిల్లీ, డిసెంబరు11:** అమరావతిని శాశ్వత రాజధానిగా చేసేందుకు పార్లమెంట్‌లో ఈ సమావేశాల్లో లేదా వచ్చే సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లోనే అమరావతిపై బిల్లు పెట్టేందుకు ముందుకెళ్తున్నామని వ్యాఖ్యానించారు. 2014 నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా గుర్తించా లా.. లేక ఇప్పటి నుంచి గుర్తించాలా అనే సాంకేతిక కారణాలతో ఆలస్యం జరుగుతోందని వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి బిల్లును మానిటర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్.అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో ఏపీ ఎంతగానో నష్టపోయిందని విమర్శించారు. 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములు వినియోగించుకోలేక ఏపీ భవిష్యత్‌ను జగన్ అండ్ కో నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ప్రణాళికా బద్ధంగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో అమరావతి బిల్లు సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతోందని తెలిపాం. వేల మంది అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు పెమ్మసాని చంద్రశేఖర్.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. హడ్కో ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని వివరించారు. కాగ్, పోస్టల్ బిల్డింగ్, కేంద్రీయ విశ్వవిద్యాల యాలు అమరావతిలో ఏర్పాటు అవుతున్నా యని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఏపీ అమరావతికి నిధులు ఇవ్వొద్దని జగన్ మోహన్ రెడ్డి అండ్ కో వరల్డ్ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని ఆరోపించారు. అమరావతి బిల్లుకు చిన్న చిన్న టెక్నికల్ వచ్చాయని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# మరో మున్సిపల్ ఛైర్మన్ పీఠం టీడీపీ కైవసం



**అనంతపురం, డిసెంబరు11:** కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నిక అయ్యారు 15వ వార్డు కౌన్సిలర్ తలారి గౌతమి. అయితే, ఎక్స్ అఫీషియో హోదాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకోవడంతో తెలుగు తమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. టపాసుల మోతతో కళ్యాణదుర్గం సందడిగా మారింది. ఈ క్రమంలో తలారి గౌతమికి టీడీపీ హై కమాండ్ శుభాకాంక్షలు తెలిపింది.కాగా, కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక గురువారం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను ఏపీ ప్రభుత్వం తొలగించడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉన్న కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో టీడీపీకి 12 మంది కౌన్సిలర్లు ఉండగా... వైసీపీకి 12 మంది కౌన్సిలర్ల బలం ఉంది. ఎంపీ, ఎమ్మెల్యే ఎక్స్అఫీషియో ఓటుతో కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ పదవిని టీడీపీ దక్కించుకుంది.రామగిరి ఎంపీపీ ఎన్నికపై ఉత్కంఠ..మరోవైపు.. రామగిరి ఎంపీపీ ఎన్నిక తీవ్ర ఉత్కంఠతగా కొనసాగింది. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది రామగిరి ఎంపీపీ ఎన్నిక. నాలుగోసారి రామగిరి ఎంపీపీ ఎన్నిక (గురువారం) జరిగింది. ఇప్పటికే రామగిరి ఎంపీపీ ఎన్నికను వైసీపీ బహిష్కరించిన విషయం తెలిసిందే. మూడుసార్లు కోరం లేక రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది.రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది సాయిలీల ఎన్నిక.రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది సాయిలీల ఎన్నికయ్యారు. కాగా ఇప్పటికే సాయిలీల ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే నలుగురు ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. మండలంలో పదిమంది ఎంపీటీసీలు ఉండగా ఒకరు చనిపోవడంతో ఎంపీపీ ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నలుగురు ఎంపీటీసీలు ఎన్నికకు హాజరు కావడంతో రామగిరి ఎంపీపీగా సాయిలీలను ఎన్నుకున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఇండిగో ప్రయాణికులకు రూ.10వేలు విలువైన ట్రావెల్ వోచర్స్- కండిషన్స్ అప్లై

**ఢిల్లీ :** విమాన సర్వీసుల రద్దు కారణంగా అసౌకర్యానికి గురైన ప్రయా ణికులకు రూ.10వేల విలువైన వోచర్లు అందిస్తామని ఇండిగో ఎయిర్‌లైన్స్ గురువారం ప్రకటించింది. అయితే డిసెంబర్ 3, 4, 5వ తేదీల్లో పూర్తిగా రద్దైన లేదా తీవ్ర జాప్యానికి గురై ఇబ్బందిపడిన విమాన ప్రయాణికులకు మాత్రమే ఈ వోచర్లను అందిం చనున్నట్లు పేర్కొంది.డీజీసీఏ నిబంధనల ప్రకారం, విమానాల రద్దు కారణంగా ప్రయాణికులకు పరిహారం అందిస్తామని, ఈ వోచర్లు ప్రయాణికులకు అదనంగా ఇస్తు న్నామని ఇండిగో పేర్కొ ంది. ఇండిగో సంక్షోభం సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడినందుకు విచారం వ్యక్తం చేసింది."ఇండిగో సంక్షోభ సమయంలో తీవ్రంగా ప్రభావితమైన కస్టమర్లకు మేము రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్స్ అందిస్తాం. వీటిని రానున్న 12 నెలల్లో ఎప్పుడైనా వాడుకోవచ్చు. మా విమానాల్లో చేసే ప్రయాణాలకు మాత్రమే ఈ వోచర్లు వర్తిస్తాయి"- ఇండిగోవిమాన సర్వీసులు తగ్గించాల్సిందే! దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, తాజా సంక్షోభం తర్వాత తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దాని విమాన సర్వీసులను స్థిరీకరించడానికి నానా తంటాలు పడుతోంది. మరోవైపు ఇండిగో వింటర్ ఫ్లైట్ సర్వీసులను 10 శాతానికి తగ్గించాలని డీజీసీఏ అధికారులు ఆదేశించారు. వాస్తవానికి డిసెంబర్ 2 తరు వాత భారీ ఎత్తున ఇండిగో విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. అంతకు ముందు వరకు ఆ సంస్థ రోజుకు సుమారు 2,300 వరకు విమానాలు నడిపేది. కానీ



డిసెంబర్ 3 నుంచి 9 వరకు ప్రతిరోజు వందలాది విమాన సర్వీసులు రద్దు లేదా ఆలస్యం అయ్యాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే అదనుగా మిగతా విమానయాన సంస్థలు భారీగా టికెట్? ధరలను పెంచేశాయి. దీనితో చాలా మంది ఎక్కడికక్కడే చిక్కుకుపో యారు. చాలా మంది పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వచ్చింది. దీనితో ప్రభుత్వం జోక్యం చేసుకుని, ఫ్లైట్ టికెట్ ధరలపై నియంత్రణ విధించింది. మొత్తానికి ఈ ఇండిగో సంక్షోభం వల్ల దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు."ప్రభుత్వ మార్గదర్శకాలకు అదనంగా, విమానం బయలుదేరే సమయానికి 24 గంటల్లోపు విమానాలు రద్దు అయితే, విమానం బ్లాక్ సమయాన్ని బట్టి, ప్రతి ప్రయాణికుడికి రూ.5వేలు నుంచి రూ.10వేలు వరకు పరిహారం అందిస్తాం" అని ఇండిగో ప్రకటించింది.ఇండిగో సీఈఓకు సమ్మన్లుఇండిగో విమాన సర్వీసులకు సుమారు ఓ వారం రోజుల పాటు తీవ్ర అంతరా యం ఏర్పడిన నేపథ్యంలో, విమాన భద్రత నియంత్రణ సంస్థ డీజీసీఏ - ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను గురువారం తన కార్యాలయానికి రావాలని ఆదేశించింది. డీజీసీఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఎల్బర్స్ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డీజీసీఏ కార్యాలయానికి రానున్నారు. ఆయనతో పాటు విమాన సంస్థలోని సంబంధిత విభాగాల సీనియర్ అధికారులు కూడా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించింది. పలు అంశాలపై సంస్థ నుంచి పూర్తి నివేదికను కోరింది. అందులో ముఖ్యంగా రద్దు చేసిన విమానాల పూర్తి జాబితా, ప్రయాణికులకు ఇచ్చిన రీఫండ్ వివరాలు, పైలట్లు%ద% కేబిన్ క్రూ నియామక ప్రణాళిక, సిబ్బంది సంఖ్య, సేవల పునరుద్ధరణ కోసం చేపట్టిన చర్యలు, ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్ నిబంధనల అమలు స్థితి వంటి విషయాలపై పూర్తి వివరాలు ఉండాలని స్పష్టం చేసింది.

# విజయ్ పార్టీకి షాక్ డీఎంకేలో చేరిన సన్నిహితుడు



**కన్నూర్ :** తమిళ సూపర్ స్టార్ విజయ్ ప్రారంభించిన తమిళగ వెట్రి కళగం పార్టీకి ఆదిలోనే ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కన్నూర్ సభ గాయం నుంచి పూర్తిగా కోలుకోక ముందే తాజాగా మరో ఝులక్ తగిలింది. విజయ్ సన్నిహితుడు సెల్వ కుమార్ పార్టీని వీడారు. వెంటనే ప్రత్యర్థి పార్టీ అయిన డీఎంకేలో చేరిపోయారు టీవీకేలో తనకు గౌరవం దక్కలేదని, ఇతర పార్టీల నుంచి వచ్చిన్న వారికే ప్రాధాన్యమిచ్చారని, టీవీకేలో కష్టపడి పనిచేసేవారికి విలువలేదని సెల్వకుమార్ పేర్కొన్నారు. సీఎం స్టాలిన్ సమక్షంలో డీఎంకేలో చేరిపోయారు. నిజానికి సెల్వకుమార్‌కు టీవీకేలో అధికారిక పదవి ఏదీ లేదు. అయితే ఆయన విజయ్‌కు సన్నిహితుడు కావడంతో ఈ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది. డీఎంకే నేతలు సెల్వకుమార్ చేరికను స్వాగతించారు. భవిష్యత్తులో మరికొందరు కూడా తమ పార్టీలో చేరతారని తెలిపారు .సెల్వకుమార్ పార్టీని వీడడం గురించి ఇప్పటివరకు టీవీకే నుంచి అధికారికంగా ఎలాంటి స్పందనా లేదు. అయితే తమిళనాడులో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విజయ్ సన్నిహితుడు డీఎంకేలో చేరడం టీవీకేపై చూపే రాజకీయ ప్రభావం గురించి చర్చ నడుస్తోంది.

# హిందువులు చైతన్యవంతులైతే ఆశించిన ఫలితం

**తమిళనాడు:** తిరుపరన్‌కుండ్రమ్ ఆలయ వివాదంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని హిందువులు చైతన్యవంతులైతే, ఈ వివాదం విషయంలో ఆశించిన ఫలితం వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ప్రస్థానంపై తిరుచిరాపల్లిలో నిర్వహించిన సదస్సు వేదికగా మోహన్ భగవత్ ఈ కామెంట్స్ చేశారు. తిరుపరన్‌కుండ్రమ్ ఆలయ వివాదాన్ని జాతీయ స్థాయిలో హైలైట్ చేయాలంటూ సభకు హాజరైన వారు ఆయన్ను కోరారు. దీనికి ఆర్ఎస్ఎస్ చీఫ్ బదులిస్తూ, ఒకవేళ అవసరమైతే తప్ప కుండా అలా చేస్తామన్నారు.ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున, ఆ మార్గంలోనే పరిష్కారాన్ని కోరుకుందా మని తెలిపారు. తిరుపరన్‌కుండ్రమ్ ఆలయ వివాదం జాతీయ స్థాయిలో హైలైట్ కావాల్సిన అవసరం ఉంటే, తమిళనాడులోని హిందూ సంఘాలు ఆ విషయాన్ని తమకు తెలియజేస్తాయన్నారు. దానిపై ఆర్ఎస్ఎస్ చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటుందని మోహన్ భగవత్ తెలిపారు. ఆ వివాదానికి తమిళనాడులోని హిందువుల బలం ప్రాతిపదికన ఇక్కడే పరిష్కారం లభించాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. తిరుపరన్‌కుండ్రమ్ ఆలయ వివాదాన్ని పెద్దదిగా చేయాల్సిన అవసరం లేదని, హిందువులకు అనుకూలంగా పరిష్కారం లభించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.తిరుపరన్‌కుండ్రమ్ ఆలయ వివాదం ఏమిటి తమిళనాడులోని మదురై జిల్లా తిరుపరన్‌కుండ్రమ్ పట్టణంలో ఉన్న గుట్టపై చ్ఛాలా శతాబ్దాలుగా అరుల్మిగు సుబ్రమ



ణ్య స్వామి దేవాలయంతో పాటు సికందర్ బాదుషా దర్గా ఉన్నాయి. డిసెంబరు 3న ఈ ఆలయంలో కార్తీక దీపోత్సవం జరిగింది. ఈ వేడుక వేళ ఆలయం ఆధ్వర్యంలో కొండ దిగువ భాగంలోని ఉచి పిళ్లయ్యర్ మండపం ఏరియాలోనే దీపాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. అయితే ఈసారి కొండపై దీపాన్ని ఏర్పాటు చేసేందుకు పలు హిందూ సంఘాల సభ్యులు యత్నించారు. కొండపై దర్గా సమీపంలో ఉన్న రాతి స్తంభం వద్ద కార్తీక దీపాన్ని ఏర్పాటు చేయొచ్చని ఇటీవలే మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ తీర్పు ఇచ్చారని నిరసనకారులు నినదించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తదుపరిగా మదురై జిల్లా కలెక్టర్, పోలీసు కమిష ర్లకు వ్యతిరేకంగా మదురై బెంచ్‌లో కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలైంది. కోర్టు ఆదేశాలను వారిద్దరు అమలు చేయలేదని పిటిషనర్ ఆరోపించారు.ఆ న్యాయమూర్తిపై ఇండియా కూటమి అభిశంసన తీర్మానం మదురై బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌పై విపక్ష ఇండియా కూటమి అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానంపై ఇండియా కూటమికి చెందిన 100 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. తీర్మానంతో కూడిన లేఖను బుధవారం రోజు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు అందజేశారు. తిరుపరన్ కుండ్రమ్ పట్టణంలోని కొండపై ఉన్న సికందర్ బాదుషా దర్గా సమీపంలో కార్తీక దీపాన్ని ఏర్పాటు చేసేందుకు అరుల్మిగు సుబ్రమణ్య స్వామి ఆలయ నిర్వాహకులకు ఆయన అనుమతులు మంజూరు చేశారు.ఓ వర్గం ప్రజలను సంతోష పెట్టేందుకే ఈ తీర్మానం : అమిత్‌షా"ఓ వర్గం ప్రజలను సంతోష పెట్టేందుకే విపక్ష పార్టీలు న్యాయమూర్తి జీఆర్ స్వామినాథన్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఒక తీర్పును ఇచ్చినందుకు జడ్జిని అభిశంసన చేయడం అనేది దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎన్నడూ జరగలేదు. ఓటుబ్యాంకును సంతోషపెట్టేందుకు విపక్ష పార్టీలు ఇలా చేస్తున్నాయి. ఈ అభిశంసన తీర్మానంపై శివసేన కూడా సంతకం చేయడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కొండపై కార్తీక దీపాన్ని వెలిగించే సంప్రదాయానికి అనుకూలంగా తీర్పును ఇచ్చినందుకు జడ్జిని అభిశంసన చేయడం సరికాదు" అని బుధవారం లోక్‌సభ వేదికగా అమిత్‌షా వ్యాఖ్యానించారు.

# సీఎం కావాలనుకుంటున్న విజయ్ కల ఫలించదు

**చెన్నై:** రాజకీయ అనుభవంలేని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ సీఎం కావాలనుకుంటున్న కల ఫలించదని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెళియన్‌వి మర్శించారు. తంజావూరు జిల్లా వరత్తనాడు సమీపంలోని నడువూరులో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ధాన్యం గోదాము నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం రూ.70.22కోట్లు కేటాయించింది. ఆ గోదాము శంకుస్థాపన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బుధవారం



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేశారు నడువూరు నుంచి మంత్రి కోవీ.చెళియన్, మాజీమంత్రి ఎస్-ఎస.పళనిమాణిక్యం, జిల్లా కలెక్టర్ ప్రియాంక పంకజం, వ్యవసాయశాఖ అధికారులు హాజరయ్యారు.అనంతరం మంత్రి కోవి చెళియన్ మీడియాతో మాట్లాడుతూ, పుదుచ్చేరి రాష్ట్రంలో గత ఏడాది నుంచి రేషన్‌దుకాణాలు పనిచేస్తున్నాయని, అయితే టీవీకే అధ్యక్షుడు విజయ్ ఆ రాష్ట్రంలో రేషన్‌దుకాణాలే లేవని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. రాజకీయ అనుభవం లేకుండానే ముఖ్యమంత్రి పీఠమెక్కాలని ఆశపడుతున్న విజయ్ కల నెరవేరదని, రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రుల కృషి, చరిత్రను ఒక్కసారి ఆయన గుర్తుచేసుకోవాల్సి అవసరం ఉందని మంత్రి సూచించారు.

# 'సర్'లో పేర్లు తొలగిస్తే వంటగది వస్తువులతో మహిళలు పోరాడాలి

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో చేపడుతున్న ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)పై సీఎం మమతా బెనర్జీ మండి పడ్డారు.పేర్లు తొలగిస్తే వంటగది వస్తువులతో పోరాటానికి మహి ళలు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. "సర్' పేరుతో తలు లు, సోదరీమణుల హక్కులను లాక్కుంటారా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వారు ఢిల్లీ నుంచి పోలీసులను తీసుకు వచ్చి తల్లులు, సోదరీమణులను బెదిరిస్తారని బీజేపీపై మండి పడ్డారు. 'బీజేపీనా మహిళలా ఎవరు ఎక్కువ శక్తివంతమైనవారో చూడాలనుకుంటున్నా' అని అన్నారు.కాగా, తాను మతతత్వాన్ని నమ్మనని, లౌకికవాదాన్ని నమ్ముతానని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ డబ్బు వినియోగించడంతోపాటు ఇతర రాష్ట్రాల వారిని తీసుకువచ్చి బెంగాల్ ప్రజలను విభజిం చడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఆదివారం కోల్‌కతా



లో నిర్వహించిన సామూహిక భగవత్ గీతా పారాయణ కార్యక్రమాన్ని విమర్శించారు. 'ధర్మం అంటే స్వచ్ఛత, మానవత్వం, శాంతి. అంతేగాని హింస, వివక్ష, విభజన కాదు' అని అన్నారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రవీంద్రనాథ్ ఠాగూర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి గొప్ప వ్యక్తులు ప్రజలను విభజించలేదని గుర్తు చేశారు.మరోవైపు స్వాతంత్ర్యం కోసం పోరాడి, దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన బెంగాల్ ప్రజలు తాము భారత పౌరులమని నిరూపించుకోవాలా? అని మమతా బెనర్జీ ప్రశ్నించారు. గాయపడిన పులి ఆరోగ్యకరమైన పులి కంటే క్రూరంగా ఉంటుందని బీజేపీని హెచ్చరించారు. తమపై దాడి చేస్తే ఎలా ప్రతిదాడి చేయాలో తెలుసని చెప్పారు. 'మీరు ఏం చేసినా సరే. బీహార్ మాదిరిగా బెంగాల్‌లో జరుగబోదు' అని అన్నారు.

# పార్లమెంట్‌లో ఈ-సిగరేట్ తాగిన టీఎంసీ ఎంపీ బీజేపీ ఆరోపణలు

పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ-సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విష యాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ-సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమ యంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని




గుర్తు చేశారు. సభలో ఈ-సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు.అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ-సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపి ంచారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహ రించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ-సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ పుకార్ల ప్రకారం.. టీఎంసీ మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ-సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

# ఎస్ఐఆర్ గడువు పెంచిన ఎలక్షన్ కమిషన్ - ఆ 6 రాష్ట్రాలు, యూటీలకు మాత్రమే

భారత ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువు పెంపు కేవలం 6 రాష్ట్రాలు, కేంద్ర పేర్కొంది.తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అండమాన్ అండ్ నికోబార్ దీవులకు చెందిన ప్రధాన ఎన్నికల అధికారుల అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. అంతేకా దు సవరించిన షెడ్యూల్‌ను కూడా గురువారం ప్రకటిం చింది. వాస్తవానికి ఈ 6 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో (డిసెంబర్ 11)తో ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియాలి. డిసెంబర్ 16న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాల్సి ఉంటుంది. కానీ ఇది వీలుపడలేదు. అందుకే ఎస్ఐఆర్ గడువును పెంచుతూ ఈసీ నిర్ణయం తీసుకుంది.సవరించిన షెడ్యూల్ ప్రకారంతమి ళనాడు, గుజరాత్‌లో ఎస్ఐఆర్ గడువును డిసెంబర్ 14 వరకు పొడిగించారు. డిసెంబర్ 19న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అం డమాన్ అండ్




నికోబార్ దీవులకు డిసెంబర్ 18 వరకు గడువు పొడిగించారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను డిసెంబర్ 23న ప్రచురిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో ఎస్ఐఆర్ గణన (ఎన్యుమరేషన్) వ్యవధిని డిసెంబర్ 26 వరకు పొడిగించారు. ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబర్ 31న ప్రచురిస్తారు.ఆ రాష్ట్రాల్లో నేటితో ఎస్ఐఆర్ కంప్లీట్ఇక గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్, రాజస్థాన్, బంగాల్‌ల్లో ఎస్ఐఆర్ వ్యవధి గురువారంతో ముగుస్తుంది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను డిసెంబం 16న ప్రచురించను న్నారు.కేరళ షెడ్యూల్‌ను గతంలోనే సవరించారు. ఆ రాష్ట్రానికి చెందిన ఎన్యుమరేషన్ వ్యవధి డిసెంబర్ 18న ముగుస్తుంది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా డిసెంబర్ 23న ప్రచురించనున్నారు.ఎలక్షన్ కమిషన్? ఆఫ్ ఇండియా నకిలీ ఓటర్లను తొలగించి, అర్హులైన ఓటర్లను చేర్చుకోవడం కోసం ఎస్?ఐఆర్? చేపట్టిన విషయం తెలిసిందే. దీనిని విపక్షాలు విమర్శిస్తూ ఉంటే, అధికార పక్షం ఎన్‌డీఏ సమర్థిస్తోంది. అర్హులైన ఓటర్లు, కొత్త ఓటర్లు ఫార 6ని పూరించి బ్లాక్ స్థాయి అధికారులకు (బిఎల్?ఓ)లకు సమర్పించాలని ఈసీ కోరుతోంది. ఇలా వీలుకాకపోతే, యాప్ లేదా ఆన్?లైన్? వెబ్‌సైట్ ద్వారా ఫారమ్?ను నింపమని ఈసీ ప్రోత్సహిస్తోంది.

# లోయలో పడ్డ ట్రక్కు 21 మంది కార్మికులు మృతి

**అరుణాచల్‌ప్రదేశ్ :** దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అతి వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అనుభవం లేకుండా క్లీనర్లు వాహనాలు నడపడం ఇలా ఎన్నో కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 21 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు.వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు.ఈ ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ !

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తము అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శానసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గుర్రైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల



'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి.

# భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

## దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు

**విజయవాడ,డిసెంబర్11:** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగను న్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



# బంగారం, వెండి ధరల దూకుడు

**● రెండు లక్షలకు చేరువలో కిలో వెండి**



**న్యూఢిల్లీ,డిసెంబర్11:** దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

# నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు



## 15 నుంచి జనవరి 11 వరకు అమలు

**చెన్నై,డిసెంబర్11:** చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది.మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం(లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

# ఉజ్వల తెలంగాణ దిశగా ఈ పరుగు

రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అపారమైన విశ్వాసం కనిపిస్తుంటే ప్రతిపక్షాలకు, వాటిని మోస్తున్న కొన్ని మీడియా సంస్థలకు ఎక్కడలేని కంటగింపుగా మారింది. వారి అడ్డగోలు విమర్శలే ఇందుకు నిదర్శనం. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పుడు వందల కోట్లు ఖర్చు చేసి ఈ సదస్సులు ఎందుకని ఒకరు, వచ్చిన పెట్టుబడులన్నీ గోబెల్స్ అని మరొకరు, ఇంకో అడుగు ముందుకేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నది తన రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసమే అని ఇంకొకరు... ఇలా దిగజారి విమర్శలు చేస్తున్నారు.ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలన్నీ ప్రపంచం నుంచి పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమలను, మౌలిక వసతులను, సరికొత్త టెక్నాలజీలను, నూతన వ్యాపార పోకడలను అలవర్చుకోవడం ద్వారానే అభివృద్ధి చెందాయి. 1971లో యూరోపియన్ మేనేజ్‌మెంట్ ఫోరం దావోస్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను ప్రపంచంలో తొలి పెట్టుబడిదారుల సదస్సుగా పరిగణిస్తున్నారు. ఆ తర్వాత 1987లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు, 2008లో యునైటెడ్ నేషనల్ వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం సదస్సు వంటివి ప్రపంచ ప్రగతికి కీలక చోదకశక్తులుగా నిలిచాయి.మన దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలు ప్రపంచ పెట్టుబడి సదస్సులను నిర్వహించాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దావోస్ లాంటి సదస్సుల్లో పాల్గొనేందుకు చూపించిన చొరవ, అటువంటి సదస్సులను హైదరాబాద్‌లో నిర్వహించడంలో ఏ మాత్రం చూపలేదు. 2003లో ప్రస్తుత ప్రధాని, ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ఏర్పాటు చేసిన 'వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'ను ప్రచారపర్వంగా కాకుండా ప్రజలకు పెట్టుబడులు వచ్చే గమ్యంగా మార్చాలని అక్కడి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సూచించిందే తప్పా నోటికి వచ్చిన విమర్శలు చేయలేదు. ఈ ఒక్క సదస్సులోనే గుజరాత్ ప్రభుత్వం రూ.87,000 కోట్ల విలువైన ఎంఓయూలు కుదుర్చుకున్నది. అప్పటిదాక ఓ మోస్తరు రాష్ట్రంగా ఉన్నదల్లా ఒక్కసారిగా ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎదిగింది. ఆ తర్వాత 2007లో మధ్యప్రదేశ్‌బీ 2010లో కర్ణాటకబీ 2015, 2019 సంవత్సరాల్లో రెండుసార్లు తమిళనాడుబీ 2018లో మహారాష్ట్ర ఇలాంటి గ్లోబల్ సమ్మిట్‌లను నిర్వహించి కోట్ల పెట్టుబడులు రాబట్టాయి.



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# రోహిత్, విరాట్‌కు గంభీర్ ఆ క్రెడిట్ ఇవ్వలేదు

### - మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శ

స్వదేశంలో సౌతాఫ్రికాతో భారత్ ఇటీవల వన్డే సిరీస్ నెగ్గడంలో స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించారు. రోహిత్ శర్మ మూడు మ్యాచ్‌ల్లో రెండు హాఫ్ సెంచరీలతో మెరిస్తే, విరాట్ ఏకంగా రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ బాది సిరీస్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాంటిది సిరీస్ విజయం తర్వాత ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఇద్దరి గురించి ప్రస్తావించలేదని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అలాగే గంభీర్ వాళ్లకు దక్కాల్సిన క్రెడిట్ ఇవ్వలేదని ఉతప్ప విమర్శించాడు. "సౌతాఫ్రికా వన్డే సిరీస్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ క్రెడిట్ ఇవ్వడం నేనైతే చూడలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సిరీస్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. తమ ఫామ్‌పై వస్తున్న సందేహాలకు ఈ ప్రదర్శనతో చెక్ పెట్టి అందరి నోళ్లు మూయించారు. అలాగే తాము ఫామ్‌లో ఉంటే టీమ్‌ఇండియాకు ఎంత చేయగలరో అంత చేసి చూపించారు. అలాంటిది గంభీర్ వాళ్ల గురించి మాట్లాడకపోవడం మాత్రం విచిత్రంగా ఉంది" అని ఉతప్ప తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. అయితే రోహిత్, విరాట్‌కు హెడ్‌కోచ్ గంభీర్‌తో ఇప్పటికే విభేదాలు ఉన్నాయని ప్రచారం సాగుతున్న వేళ ఉతప్ప వ్యాఖ్యలు పుకార్లకు బలం చేకూరుస్తున్నాయి. 'నిజంగానే సీనియర్లు గంభీర్ పట్టించుకోవడం లేదా' అన్న సందేహాలు క్రికెట్ అభిమానుల్లో కలుగుతున్నాయి. ఇక గతేడాది టీ20 వరల్డ్‌కప్ నెగ్గిన అనంతరమే రో-కో పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే గంభీర్ ఒత్తిడి వల్లే ఈ ఇద్దరూ టెస్టులకు గుడ్ బై చెప్పారన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ




సంచలనం సృష్టించాడు. ఈ సిరీస్‌లో హిట్‌మ్యాన్ 101 సగటుతో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీంతో రోహిత్‌కు ఈ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. ఇక ఇప్పటిదాకా రోహిత్ శర్మ 279 వన్డేల్లో 271 ఇన్నింగ్స్‌లలో 11,516 పరుగులు చేశాడు. ఇందులో వాటిలో 33 సెంచరీలు, 61 అర్ధ సెంచరీలు ఉన్నాయి.మరోవైపు, విరాట్ భారత్‌లో ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. రెండు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ సహా 302 పరుగులు సాధించి ఔరా అనిపించాడు. రాంచీలో 135 పరుగులు, రాయ్‌పుర్‌లో 102 పరుగులు, విశాఖపట్నంలో 65 పరుగులు చేశాడు. దీంతో విరాట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. ఓవరాల్‌గా విరాట్ 308 వన్డేల్లో 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలు, 76 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్




2025 పురుషుల జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్ దక్కింది. రీసెంట్‌గా ఈ టోర్నీలో సెమీఫైనల్‌లో ఓడిన భారత్, తాజాగా మూడో స్థానం కోసం అర్జెంటినాతో తలపడింది. ఈ మ్యాచ్‌లో అర్జెంటినాపై ఆధిపత్యం సాధించిన భారత్ 4-2 తేడాతో నెగ్గి, బ్రాంజ్ మెడల్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో అదరగొట్టిన అన్‌మోల్ ఎక్కాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.భారత జట్టులో అంకిత్ పాల్, మన్మీత్ సింగ్, శ్రద నంద్ తివారీ, అన్‌మోల్ ఎక్కా తలో ఒక గోల్ సాధించారు. అర్జెంటీనా తరఫున నికోలస్ రోడ్రిగ్జ్, శాంటియాగో ఫెర్నాండెజ్ గోల్స్ చేశారు. దీంతో భారత్ 4-2 తేడాతో నెగ్గి టోర్నీని మూడో స్థానంతో ముగించింది. అయితే ఈ టోర్నీ చరిత్రలో భారత్ మూడో స్థానంలో నిలవడం ఇదే తొలిసారి కావడం విశేషం.ఈ టోర్నీలో మురిడో స్థానంలో నిలిచిన భారత్‌కు హాకీ ఇండియా క్యాష్ రివార్డ్ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో అధికారికంగా అనౌన్స్ చేసింది. దీంతో ఒక్కో ప్లేయర్‌కు రూ.5 లక్షల నజరానా అందనుంది. అలాగే సపోర్టింగ్ స్టాఫ్‌లోని ఒక్కొక్కరికి రూ.2.5 లక్షలు ఇవ్వనున్నారు. కాగా, భారత్ చివరిసారిగా 2016లో జూనియర్ హాకీ ప్రపంచకప్‌లో విజేతగా నిలిచింది. ఆ తర్వాత 2021, 2022 ఎడిషన్లలో నాలుగో స్థానానికే పరిమితం అయ్యింది. ఈసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్ రీసెంట్‌గా సెమీఫైనల్‌లో 1- 5 తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ జర్మనీ చేతిలో ఓడింది. ఇక ఈ టోర్నీలో భారత్ 2001, 2016లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది.కాగా, ఈ టోర్నీలో జర్మనీ ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం స్పెయిన్‌తో జరిగిన ఫైనల్‌లో జర్మనీ షూటౌట్‌లో 3-2తో నెగ్గి విజేతగా అవతరించింది. ఫైనల్ మ్యాచ్‌లో నిర్ణీత సమయం ముగిసే సమయానికి స్కోర్లు 1- 1తో సమం అయ్యాయి. దీంతో మ్యాచ్ షూటౌట్ రౌండ్‌కు వెళ్లింది. ఇందులో డిఫెండింగ్ ఛాంపియన్ స్పెయిన్‌పై జర్మనీనే నెగ్గింది. కాగా, జూనియర్ హాకీ ప్రపంచకప్ నెగ్గడం జర్మనీకి ఇది ఎనిమిదోసారి కావడం విశేషం. ఇక గత ఎడిషన్‌లోనూ ఛాంపియన్‌గా నిలిచిన జర్మనీ, ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగింది

# ఐపీఎల్ వేలంలో తొలిసారి శ్రేయాస్ అయ్యర్..




ఐపీఎల్ 2026 మినీ వేలానికి రంగం సిద్ధమైంది. డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న ఈ వేలంలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకోనుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలిసారిగా వేలంపాటలో పాల్గొననున్నాడు. సాధారణంగా జట్టు యజమానులు, కోచ్‌లు వేలంలో పాల్గొంటారు. కానీ, ఈసారి కెప్టెన్ అయ్యర్ స్వయంగా వేలం టేబుల్ వద్ద కనిపించనున్నాడు.పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఈ వేలానికి దూరంగా ఉండనున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌కు కామెంటేటర్‌గా రికీ పాంటింగ్ వ్యవహరిస్తున్నాడు. ఈ బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన అబుదాబికి రాలేకపోతున్నాడు. అందుకే, జట్టు బాధ్యతలను సమన్వయం చేసుకునేందుకు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వేలంలో పాల్గొననున్నాడు. మరోవైపు, శ్రేయాస్ అయ్యర్ ప్రస్తుతం గాయం కారణంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడుతుండగా క్యాచ్ పట్టే క్రమంలో అతని పక్కటెముకలకు గాయమైంది. దీనికి శస్త్రచికిత్స కూడా జరిగింది. ప్రస్తుతం కోలుకుంటున్న అయ్యర్, జనవరి 2026లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్ ద్వారా మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఖాళీ సమయం ఉండటం వల్ల ఆయన వేలానికి హాజరవుతున్నాడు.పంజాబ్ కింగ్స్ జట్టు ఇప్పటికే సమతుల్యంగా ఉంది. ఈ మినీ వేలంలో వారు కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంది.

# తుది జట్టులో మార్పులు చేయలేదు

### • సూర్యకుమార్ యాదవ్

సౌతాఫ్రికాతో రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సూర్యకుమార్ యాదవ్ మరో ఆలోచన లేకుండా ఛేజింగ్‌కు మొగ్గు చూపాడు. డ్యూ ఫ్యాక్టర్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు. డ్యూ పరిస్థితుల్లో ముందుగా బౌలింగ్ చేయడం మంచి ఆప్షన్ అని తెలిపాడు.'మేం ముందుగా బౌలింగ్ చేస్తున్నాం. డ్యూ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ముందుగా బౌలింగ్ చేయడం మంచి ఆప్షన్. ఇదో అద్భుతమైన మైదానం. ఇక్కడ తొలి పురుషుల మ్యాచ్ జరుగుతుంది. ఎంతో ఉత్సాహంగా ఉంది. మా కుర్రాళ్లు బాధ్యతతో ఆడటం చాలా ముఖ్యం. గత మ్యాచ్‌లో 175 మంచి స్కోర్. మా బౌలర్లు కూడా




అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. హార్దిక్ పాండ్యాతో జట్టు సమతూకంగా ఉంటుంది. అతను కూల్‌గా ఆడటం, బౌలింగ్ చేయడం జట్టుకు కీలకం. మేం విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఎయిడెన్ మార్క్‌రమ్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. వికెట్ చాలా బాగుంది. భారీ స్కోర్ చేసి భారత్‌పై ఒత్తిడి తేవాలనుకుంటున్నాం. ప్రతీ మ్యాచ్ ఓ గుణపాఠమే. కొన్నిసార్లు మనకు కలిసిరాదు. ఈ పిచ్ గురించి కొన్ని ఓవర్ల తర్వాత మాకు ఫీడ్‌బ్యాక్ వస్తుంది. మేం భారీ లక్ష్యాన్ని నమోదు చేయాలనుకుంటున్నాం. మా జట్టులో మూడు మార్పులు చేశాం.

# నేటి నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం

### - భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం

యూఏఈ వేదికగా నేటిఅండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది. ఈ అండర్-19 ఆసియా కప్‌లో ఏ జట్టు పైచేయి సాధిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది. అండర్-19 ఆసియా కప్‌లో భారత్‌కు ఆయుష్ మాత్రే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ వైభవ్ సూర్యవంశీ కూడా భాగమయ్యాడు. నుంచి అండర్-19 ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్తాన్ మధ్య మరో మహా సమరం జరగనుంది.




ఈ టోర్నమెంట్‌లో టీమిండియా షెడ్యూల్ ఏమిటో, దాయాది దేశంతో ఎప్పుడు తలపడుతుందో తెలుసుకుందాం. అండర్-19 ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ డిసెంబర్ 14, ఆదివారం నాడు జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్ ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుంది. సీనియర్ మెన్స్ ఆసియా కప్‌లో భారత్ పాకిస్తాన్‌ను ఫైనల్‌తో సహా 3 సార్లు ఓడించింది. అయితే రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో మాత్రం పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# 'అఖండ 2' సినిమాకు తెలంగాణ హైకోర్టు షాక్... టికెట్ రేట్ల పెంపు జీవో రద్దు



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2' చిత్రానికి విడుదల ముందు ఊహించని షాక్ తగిలింది. తెలంగాణలో ఈ సినిమా ప్రీమియర్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్లు ప్రారంభం కానుండగా ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే, 'అఖండ 2' సినిమాకు ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం, టికెట్ ధరలు పెంచుకోవడానికి వీలు కల్పించడాన్ని సవాలు చేస్తూ అడ్వకేట్ పాదూరి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టులో లంచ్-మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన న్యాయస్థానం, ప్రభుత్వ జీవోను తక్షణమే నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర హెూంశాఖ, చిత్ర నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన ఈ భారీ యాక్షన్ చిత్రం రేపు (డిసెంబర్ 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ రాత్రికి ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడి పాత్ర పోషించారు. తాజా కోర్టు ఆదేశాలతో ఇవాళ రాత్రి జరగాల్సిన ప్రీమియర్ షోలపై గందరగోళం నెలకొంది. టికెట్ ధరల విషయంలోనూ సందిగ్ధత ఏర్పడటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన '12ఏ రైల్వే కాలనీ'

విలక్షణ నటనతో ఆకట్టుకుంటున్న నటుడు అల్లరి నరేశ్ నటించిన తాజా చిత్రం '12ఏ రైల్వే కాలనీ'. నవంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తూ హఠాత్తుగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఈ చిత్రం ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాలకే డిజిటల్ ప్రీమియర్ కావడం గమనార్హం. నాని కాసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అల్లరి నరేశ్‌కు జోడీగా కామాక్షి భాస్కర్ల నటించారు. సీనియర్ నటుడు సాయికుమార్, గెటప్ శ్రీను, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో అల్లరి నరేశ్ మరోసారి తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇక కథ విషయానికొస్తే.. వరంగల్ రైల్వే కాలనీలో నివసించే అనాథ కార్తీక్ (అల్లరి నరేశ్), స్థానిక రాజకీయ నాయకుడికి నమ్మినబంటుగా ఉంటాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లో ఆరాధన (కామాక్షి భాస్కర్ల)ను చూసి ప్రేమలో పడతాడు. అయితే ఆరాధన ఎవరు? ఆమె గతం ఏమిటి? ఆమె తన భార్య అంటూ కథలోకి ప్రవేశించిన జయదేవ్ షిండే ఎవరు? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా సాగుతుంది.




# తెలుగు తెరపై విరిసే మరో మలయాళ బ్యూటీ!




తెలుగు తెర ఎప్పటికప్పుడు కొత్త కథానాయికలను పరిచయం చేయడానికి ఉత్సాహాన్ని కనబరుస్తూ ఉంటుంది. కొత్త బ్యూటీలను ఆదరించడానికి ఇక్కడి ప్రేక్షకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. ఒకప్పుడు ఇక్కడి సిల్వర్ స్క్రీన్ పై ముంబై భామల హవా కొనసాగినప్పటికీ, ఆ తరువాత కాలంలో మలయాళ భామలు తమ జోరును కొనసాగిస్తూ వచ్చారు. ఇప్పటికీ ఇక్కడ వారి దూకుడే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే మరో అమ్మాయి మలయాళం నుంచి దిగిపోయింది. ఆ బ్యూటీ పేరే అనశ్వర రాజన్. అనశ్వర రాజన్ .. మలయాళంలో .. అక్కడి యూత్ లో ఇప్పుడు విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. అనశ్వరలో ఏదో తెలియని ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుంది. అందుకు సహజమైన ఆమె అభినయం కూడా తోడవడం .. సక్సెస్ లు వచ్చిపడటంతో బిజీగా మారిపోయింది. మలయాళంలో వచ్చిన 'నెరు' .. 'రేఖాచిత్రం' వంటి చిత్రాలు ఆమె నటనకి అద్దం పడతాయి. మోహన్ లాల్ వంటి గొప్ప నటుడితో ప్రశంసలు అందుకోవడం అనశ్వర ప్రతిభకు నిదర్శనం అనే చెప్పాలి. మలయాళంలో ఇప్పుడు అనశ్వరకి విపరీతమైన క్రేజ్ ఉంది. అక్కడి సినిమాలను లైన్లో పెడుతూనే, ఆమె తెలుగు .. తమిళ .. హిందీ సినిమాలు చేయడానికి ఆసక్తిని కనబరుస్తూ ఉండటం విశేషం. తెలుగులో ఆమె చేసిన 'ఛాంపియన్' సినిమా ఈ నెల 25వ తేదీన థియేటర్లకు రానుంది. శ్రీకాంత్ తనయుడు రోషన్ జోడీగా ఆమె పరిచయమవుతూ ఉండటం విశేషం. ఈ సినిమా హిట్ అయితే అనశ్వర ఇక్కడ మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంది. ఓటీటీ సినిమాల ద్వారా అనశ్వర అభిమానులుగా మారిపోయిన ఇక్కడి కుర్రాళ్లంతా ఈ సినిమా కోసమే వెయిట్ చేస్తున్నారు.

# సూర్య సినిమా సమ్మర్ కి షిఫ్ట్..

కోలీవుడ్ స్టార్ సూర్య ఆర్ జె.బాలాజీ కాంబినేషన్ లో వస్తున్న సినిమా కరుప్పు. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ సినిమా అసలైతే లాస్ట్ దసరాకే రిలీజ్ అనుకున్నారు కానీ సినిమాను రిలీజ్ చేయలేదు. అక్టోబర్ మిస్సైనా నవంబర్, డిసెంబర్ లో రిలీజ్ ఉంటుందని అనుకోగా తమ్ముడి సినిమా వా వాతియార్ ఉందని సూర్య తన సినిమా రిలీజ్ చేయలేదు. చూస్తుంటే సినిమా నెక్స్ట్ ఇయర్ సమ్మర్ కి వాయిదా పడినట్టే అని తెలుస్తుంది. కరుప్పు సినిమాలో సూర్య చాలా రోజుల తర్వాత ఒక మాస్ రోల్ చేశారు. %శాశ్రీంశీ =ఘుఃఒ% - 'పెద్ది' డేట్ మిస్సయితే.. ప్లాన్ ఏంటీ? మాస్ యాంగిల్ లో సూర్యని చూడాలని.. ఆర్జే బాలాజీ తన డైరెక్షన్ లో చేస్తున్న మాస్ అటెంప్ట్ గా కరుప్పు వస్తుంది. సూర్యని మాస్ యాంగిల్ లో చూడాలని అనుకునే ఫ్యాన్స్ అందరికీ ఈ సినిమా నచ్చేస్తుందని అంటున్నారు. ఐతే సినిమాపై మంచి బజ్ ఉన్నా కూడా రిలీజ్ విషయంలో ఏర్పడుతున్న ఈ కన్ ఫ్యూజన్ సినిమా మీద ఏర్పడ్డ బజ్ తగ్గిస్తుంది. రిలీజ్ ఎప్పుడన్నది క్లారిటీ లేకుండా ఉండటం వల్ల ఫ్యాన్స్ లో ఆసక్తి తగ్గుతుంది. కరుప్పు సినిమా సూర్య నుంచి రాబోతున్న క్రేజీ మాస్ సినిమా అని తెలుస్తుంది. ఈ సినిమాలో సూర్య తన వింటేజ్ స్టైల్ లుక్ అండ్ యాక్టింగ్ తో అదరగొట్టేస్తారని అంటున్నారు. ఈమధ్య స్టార్స్ ని తమ వింటేజ్ లుక్ తో చూపించి ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందిస్తున్నారు. సో ఇప్పుడు అదే తరహాలో సూర్య కూడా కరుప్పుతో తన ఫ్యాన్స్ ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉన్న మమితా.. ఈ సినిమా తర్వాత తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో సినిమా చేస్తున్నాడు సూర్య. ఆ సినిమా కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సూర్య వెంకీ అట్లూరి కాంబినేషన్ సినిమాలో మమితా బైజు హీరోయిన్ గా నటిస్తుంది. యూత్ లో విపరీతమైన క్రేజ్ ఉన్న మమితా ఈసారి తెలుగు స్ట్రైట్ సినిమాతో ఆకట్టుకునేలా ఉంది. సూర్య కరుప్పు సమ్మర్ కి వాయిదా పడితే వెంకీ అట్లూరి సినిమా నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో వస్తుంది. సార్, లక్కీ భాస్కర్ తో సూపర్ హిట్ అందుకున్న వెంకీ ఈసారి సూర్యతో ఎలాంటి సినిమాతో వస్తాడా అన్న ఎగ్జైట్ మెంట్ ఆడియన్స్ లో ఉంది. కరుప్పు సినిమా ప్రమోషనల్ కంటెంట్ బాగానే ఉన్నా కూడా థియేట్రికల్ రన్ బిజినెస్ విషయంలో ఇంకా క్లారిటీ రాలేదని తెలుస్తుంది.




# నాలుగు పతకాలతో గట్టి సమాధానం

టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అసలు సిసలైన్న ÷టైర్‌గా నిలుస్తోంది. కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.'అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీకి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.





# దురంధర్‌పై హృత్రిక్ ప్రశంసలు



ఇటీవల విడుదలైన ధురంధర్ ప్రశంసలు అందుకుంటుంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు ఈ చిత్రంపై రివ్యూ ఇవ్వగా తాజాగా హృతిక్ రోషన్ దీని గురించి మాట్లాడారు. అయితే, ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తప్పుపడుతున్నారు. సినిమా చాలా బాగుందన్న హృతిక్ ఇందులో చూపించిన రాజకీయ అంశాలను తాను అంగీకరించనని అన్నారు. నాకు ఈ చిత్రం చాలా నచ్చింది. ఇంత గొప్ప కథను ప్రేక్షకులకు అందించినందుకు చిత్ర బృందానికి అభినందనలు. హృదయానికి హత్తుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. కథను తెరకెక్కించిన విధానం మెప్పించింది. సినిమా అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇందులో చూపించిన రాజకీయపరమైన అంశాలను నేను అంగీకరించలేకపోతున్నా.